సప్త సంతానం

ఆళ్ళ కృష్ణవేణి

పుట్టిన ప్రతి మనిషికి వయసు రానురాను ఆలోచనాశక్తి పెరుగుతుంది. అది పెరిగే కొలదీ వూహల్లో ఎన్నో వూహించు కుంటాడు. రాజకీయంలో దిగాలను కునే వాడు, దిగిన వాడు తను అమెరికా ప్రెసిడెంటు అయినట్లు కూడా కలలు కనగలడు. అది సాధ్యమా, అసాధ్యమా అని కూడా ఆలోచించ కుండ స్నానాల గదిలో కూనిరాగాలు తీసే వారు తాము యమ్. ఎస్. సుబ్బలక్ష్మి కన్నా గొప్పవాళ్ళైనట్లు వూహించుకో వచ్చును. వూహ ... రకరకాలుగా వుంటుంది

పెండ్లి కావలసిన ఆడపిల్ల అమితాబచ్చనో కమల్‌హాసన్ వంటి వాడు వచ్చి ఎగరేసు కొని పోతాడని కలలు కని వూహల్లో మురిసిపోవచ్చు. ఇంకా ఎన్నెన్నో వూహలు..... ఎన్ని రకాలుగా సంతోషంగానో భయంగానో ఆందోళనగానో వూహించుకో వచ్చుగాని.... తనకి పిల్లలు పుట్టరేమో నని మాత్రం ఏ పిల్లగాని ఏ యువకుడుగానీ సర్వాకైనా అనుకోరు. సరికదా!పైగా అసలు "మాకు పిల్లలే వద్దు- పెళ్ళంటూ చేసుకుంటే యిద్దరం రూమంటూ తిరుగుతూ సంతోషంగా వుంటాడు, పిల్లల జంజాటనం మా కొద్దు అని మురిపెంగా అంటూ వుంటారు.

అలానే పిల్లని చూడడానికి వచ్చేవాళ్ళు ఆ పిల్ల వంశం గొప్పదా కాదా, పిచ్చి గిచ్చి వంటివి వున్నాయా, కోడలు నలుపు అయితే కులం నలుపవుతుంది, తెలుపా, బాగా పొడరు అద్దిందా? మాటలు తొస్సిపోకుండా వస్తాయా రావా? కాలు వంకరా? సూదిలో దారం ఎక్కించగలదా? సుడి ఏమైనా వుందా? యీ విడ కాలు పెట్టగానే ప్రాణగండం కలగదు కదా! ఇలా ఆలోచిస్తారు గానీ.... యీ పిల్లకి పిల్లలు పుడతారో లేదో అనే అనుమానం మాత్రం నామమాత్రంగా కూడా ఎవ్వరికి రాదు.

నన్ను తన కొడుక్కి చేసుకునేటప్పుడు మా అత్తగారికి రాలేదు.

"నీ పేరేమిటమ్మా" అని నన్ను అడిగినప్పుడు.

"హరిద్రా" అని నేనంటే.

"అదేం పేరు సోద్యంగా వుంది. నే పుట్టి బ్రాహ్మణుల యింట్లో యీ పేరు వినలేదే" అని బుగ్గన వేలుంచుకొంది.

"ఆవిడ పేరు అలిమేలు మంగ తాయారమ్మ"

దానికి మా నాన్నగారు 'అది మన పేరేనమ్మా!'

'హరిద్రా' అంటే పసుపు అని అర్థం . అది పచ్చగా వుందని ఆ పేరు పెట్టాను" అని అన్నారు.

ఆయన అయుర్వేద వైద్య శిఖామణి మరి. ఆయన చేతుల్లో 'బసవరాజీయం' ఎప్పుడూ వుంటుంది.

"ఓహో అలానా అన్నగారూ! అలానే పచ్చగా పదికాలాలపాటు బిడ్డ పాపలతో సంతోషంగా వుండాలి" అని ఆశీర్వదించారు.

అది ఫలించలేదు.

నేను బయట చేరినప్పుడు నొసలు చిట్లించి-నావిడ విసుక్కుని చివరకి బాహాటంగానే సణగడం ప్రారంభించారు.

"బయట అయితే చాలు మా అత్తగారు నా మొహానికి యింత పిండాకూడు కూడా వేసేది కాదు. ముట్టుగాలి తగిలి నేను మైల పడనా అని. ఎవ్వరైనా ఆ వేళకి వస్తే కబళం దక్కినట్లు, అందరూ తినగా మిగలేవి, అది మాడు పెచ్చులు, యింకా నేను నయం" అంటూ రాత్రి మిగిలిన చద్ది అన్నం నీళ్ళు కారిపోయింది మడి కట్టుకోక ముందు నా ముందు విసిరి తరువాత ఆవిడ మడి కట్టుకునేది. తిరిగి ముద్ద మరునాడు వుదయమే.

మేము బ్రాహ్మలమే. శుచి శుభ్రం ఆచారం మా యింట వున్నది. అయినా యింత భయంకరంగా మాత్రం లేదు.

పిల్లలు లేరు.

"వేదకాలం నుండి వున్నది, జరిగింది, జరుగుతున్నదేగా, పిల్లలు పుట్టక పోతే వంశాన్ని అలా నాశనం చేసుకుంటామా, మా వంశం దుంపనాశనం చేయడానికే వచ్చింది మహాతల్లి, మళ్ళి పెళ్ళి చేసుకోరా వెధవాయి అంటే వాడు పెళ్ళాం బెల్లం అంటున్నాడు. మా తాతగారు సంతానం లేదని నాలుగు పెళ్ళిళ్ళు చేసుకుంటే చివరకి నలుగురికి పన్నెండేసి మంది పిల్లలు కలిగారట." అంటూ ఆవిడ నేను వినేలా ఎవ్వరెవ్వరు పిల్లలు కోసం మళ్ళి పెళ్ళిళ్ళు చేసుకున్నారో ఆ వుదంతం అంతా ఏకరువు పెడూ వుండేవారు వత్తులు చేసుకుంటూ ఇరుగమ్మతో పొరుగమ్మతో.

నాతో వ్రతాలు నోములు ముడుపులు చెయించారు.

సుబ్రమణ్యా షష్ఠి వ్రతం, రాత్రి కాలంలో అమ్మవారి గుడిలో నిమ్మకాయలో నేతి దీపం, పౌర్ణిమలు, చవితులు, విఘ్నేశ్వర పూజలు, బొమ్మల నోములు, ఆ నోములు, యీ నోములు, మాసంలో సగం రోజులు వుపవాసాలతో నే గడిచేది. నిత్యం వుపవాసాల వలన విపరితమైన వేడిచేసి ఇరవై ఒక్క రోజుకంతా బయట చేరేదాన్ని

"వూరికే అన్నారా! దరిద్రుడికి ఆకలెక్కువా, పిసినారికి ఖర్చు ఎక్కువా అని. అందరూ నెలకి ఒకసారి ముట్టువుంటే మా తద్దినం నెలకి రెండుసార్లు. అందరిళ్ళల్లో తద్దినాల పండుగైతే మా యింట్లో ముట్లు పండుగ. చేసుకున్న వారికి చేసుకున్నంత. ఈ పాపిష్టికి సంతానయోగం వుంటే యిలా ఎందుకు జరుగుతుంది" అని తిట్టేవారు.

చివరికి ఒకనాడు "మావారే ఆచారాల సంగతి దేవుడెరుగు గానీ అమ్మగోలని, మాటలని నేనే విని సహించలేక పోతున్నాను. నీవు నెలకి ఒకసారి మాత్రమే బయట కూర్చో, యింకోసారి అమ్మతో చెప్పకు" అని అన్నారు.

అలవాటైన ఆచారం

మౌనంగా నాశనం చేయడం యిష్టంలేక ఆవిడ తిట్లని భరించి నెలకి రెండుసార్లు బయట చేరేదాన్ని

మా నాన్నగారు వైద్యశిఖామణి నా దురదృష్టానికి తగ్గట్లు అన్నట్లు గుండె పోటుతో మరణించారు. ఆయన వుండి వుంటే నాకు తప్పక వైద్యం చేసి మా అత్తగారి వాగ్బాటి నుండి నన్ను రక్షించి వుండేవారు. ఆయన ఎంతోమందికి పిల్లలు లేనివారికి వైద్యం చేసి సంతాన యోగులని చేశారు. ఆయన పుణ్యం నన్ను కాపాడ లేదా? నేను ఏం పాపం చేశానని సంతాన హీనురాలినిగా వుండవలసి వచ్చింది. ఎందరికో వుచిత వైద్యం చేసి ప్రాణాలని నిలిపారే, వారి పుణ్యమైనా నన్ను కాపాడ లేదా? పైగా ఆయన "హరిద్రా" అని పేరు వేరే పెట్టారు.

నేను పచ్చగా లేనే. ఆయన పెట్టిన పేరు వమ్ము అయినట్లే కదా!

మా నాన్న పోయినప్పుడు నేను ఆయన లైబరిని గోనె సంచులలో కట్టి వెంట తెచ్చుకున్నాను. నాలుగు గోనె మూటలతో రిక్షాలో నుంచి దిగగానే మా అత్త మొహం చాటంత అయింది. మా పుట్టింటివారిని తెగపొగిడింది. నేను కక్కలేక మింగలేక గుడ్లు మిటకరిస్తూ వుండిపోయాను. మావారు గబగబా చెప్పు లేసుకొని బయటికి వెళ్ళిపోయారు.

కత్తిపీట తీసుకొని పురికొస తెగ్గొట్టి తెరిచి చూస్తే ఏముంది అందులో....

ఆవిడ ఆశించినట్లు వెండి సామాను, ఇత్తడి సామాను, స్టీల్ సామాను కాకుండా.... పుస్తకాలు వున్నాయి.

మా యింట్లో మా తాతల కాలం నాటివి రాచిప్పలు వున్నాయి. "రోటి పచ్చడి రాచిప్పలో చేస్తేనే దాని రుచి మా యింట్లో అవి పోయాయి-

గానీ మి నాన్న ఏలానూ పోయాడు, మి అన్నలని అడిగి ఆ రాచిప్పలు తెచ్చుకో!" అని ఆవిడ చావు యింటి నుండి వెళ్ళేటప్పుడు చెప్పింది. కనీసం ఆ రాచిప్పలు కూడా లేవు

ఆవిడకి చిర్రెత్తు కొచ్చింది. అంకాలమ్మ శివాలు వేసినట్లు, పూనకం వచ్చినప్పుడు రొప్పుతూ నానాతిట్లు తిట్టి – "నీవు అష్టదరిద్రురాలివే, అందుకే నీకు యీ బుద్ధులు మనిషికి ఏదో ఒక సిరి వుంటుంది నీకు ఏ సిరి లేదు. అన్ని లేములతో బాటు నీకు సంతానలేమి. పైగా యీ వెధవ దరిద్రం వేరే తెచ్చావా? యిప్పుడే కిరసనాయిలు పోసి నిప్పు అంటిస్తా" అని నిజంగా అన్నంత పని ఆవిడ చేయబోయింది గానీ మా మామగారు ఆపారు.

ఆవిడ మంచావిడే. నాకు పిల్లలు లేకపోవడం-వలన ఆవిడలో ఎక్కడో అణగివున్న క్రూరత్వం ఇలా బయటకి వస్తోంది. కొడుక్కి పిల్లలు లేరే అనే బాధ ఆవిడని హిస్టీరియా పేషంటు మాదిరి తయారు చేస్తోంది

నేను నుంచున్నా తప్పే, కూర్చున్నా తప్పే ఏపని చేసినా అది చివరికి పిల్లలు లేని లేమి దగ్గరికి వచ్చి ఆగుతోంది

"తురక వేప తిను . పిల్లలు పుడతారు" అని బత్తాయి కాయంత ముద్దని నూరి తీసుకొచ్చి యిచ్చింది.

తురకవేప కడుపులో పురుగుచేరి ముట్టప్పుడు కడుపు నొప్పితో బాధపడే వారికి బాగా పనిచేస్తుంది. స్త్రీ శరీరంలో వుత్పత్తి అయ్యే అండాన్ని యీ పురుగులు తినేస్తాయి కాబట్టి గర్భం నిలవదు. అటువంటివారు తురకవేప చిన్న వుసిరికాయంత ముద్ద అరటిపండులో పెట్టుకొని తింటె ఆ పురుగులు చనిపోయి గర్భం నిలుస్తుంది.

నాకా కడుపు నొప్పి లేదుగా అయినా తిననంటే ఆవిడ వూరుకోదు. అంత ముద్ద తినకపోయినా కొంతైనా తిని నానా అవస్థపడ్డాను.

ఆవిడ నోచమన్న నోములన్నీ నోచాను. ఆవిడ తినమన్నదంతా తిన్నాను.

నా కొడుక్కి పిల్లలు లేరే అనే దిగులుతో నే ఆవిడ తనువుని చాలించింది

ఆమె వున్నంతకాలం నా కాలం వుపవాసాలు పూజలతో నే సరిపోయింది.

నేను తెచ్చుకున్న పుస్తకాల మూటలు తెరవనన్నా తెరవనీయకుండా ఆవిడ అటక ఎక్కించేయడం వలన యిన్ని సంవత్సరాలలో అవి ఏమయ్యాయో కూడా నేను చూడలేదు.

క్రిందకి దింపించి చూస్తే ఎలకలు కొరికి, పుస్తకాల పురుగులు తిని, అవ శానదశలో వున్నాయి.

మా అత్తగారు అన్నట్లు నేను నిజంగా అష్ట దరిద్రురాలనే అనుకుంటా, లేకపోతే యీ పుస్తకాలైనా నాకు ఎందుకు దక్కలేదు.

ఈ ఒంటరి జీవితానికి తోడు అవేకదా!

ఆయుర్వేద పుస్తకం బసవరాజీయం, వస్తు గుణదీపిక, శబ్దార్థచంద్రిక, అమరకోశం, నీతిశాస్త్రం మాత్రం. ఎలకల పాలబడలేదు. అంతవరకూ నేను అదృష్టవంతురాలనే.

డబ్బాలు ఖాళీవి పారేయడానికి మనసు వొప్పక వుంచుమన్నవి సీసాలు, మూతలు, దారపువుండలు అవీ ఇవితో అలమారా అంతా నిండి వుంది. అంతా ఎత్తి పారవేసి శుభ్రంచేసి యీ పుస్తకాలంతా వాటిలో సర్ది, కలరావుండలని పొడిచేసి జల్లి, వాటికి యిన్ని సంవత్సరాల తరువాత రక్షణ కల్పించాను.

మా నాన్న పదకొండేసి పుటాలు పెట్టిన ఆయుర్వేదమందులన్నీ సీసాలో వున్నాయి. అభ్రక భస్మం, ముత్యం భస్మం, కాసీస భస్మం సువర్ణ భస్మం, రజిత భస్మం....

(రజిత భస్మానికో కథ వుంది. మా అమ్మకి మా తాతగారు మా పెద్ద మామయ్య పెండ్లికి ఒక పట్టుచీర కొనియిచ్చారు. అది పూర్తిగా వెండి బంగారలతో నేసిన పూలచీర (జరి) (ఈ కాలంలో అటువంటి చీర లేదు) మా నాన్న కళ్లంతా ఆ చీరమిదే. అందులో వున్న వెండిని కరిగించి భస్మంచేస్తే వొంటికి మంచిదని ఆయన, యివ్వమని మా అమ్మ యివ్వనని. చివరకి దొంగలపేరు చెప్పి భయపెట్టి ఆ చీరని తీసుకొని కాలిస్తే 200 తులాల వెండి, ఒకతులం బంగారం వచ్చింది. వాటితో సువర్ణ భస్మం, రజిత భస్మం చేశారు.)

తామ్ర భస్మం కృష్ణాభ్రక భస్మం, ఖడ్గలోహ భస్మం అయస్కాంత భస్మం, లోహాభ్రకసిందూరం, కాంతాభ్రక సింధూరం నాగభస్మం, వంగభస్మం, హేమ మాక్షికభస్మం, వైక్రాంత.... ఇలా ఎన్నో వున్నాయి.

ఇరవైనాలుగు గంటలు పుటాలు, కల్వం పత్రంలో నూరుకోవడం, రక్తపోటుకి మందు, తొకమల్లి పూల రసంతో నూరేవారు. ఆ తొకమల్లి పూలు తెల్లవారు ఝామున లేచి నేను వెళ్లి ఏరుకొచ్చి యిచ్చేదాన్ని (నా చిన్నప్పుడు).

ఇన్ని వున్నా లాభం ఏమిటి? వాటి వాడకం నాకు తెలియదు. వసుగుణ దీపికని రాత్రింపవళ్ళు తిరగవేసి అందులో చెప్పిన వైద్య విధానాలని అనుసరించి చూశాను.

శారద శోభ

—సోమసుందర్

శరత్కాల మొచ్చిందని
రెల్లుకెలా తెలిసిందో?
తలపైన తురాయి దాల్చి
మెరుస్తోంది రాజులాగ!

చేట చెవుల ఏనుగువలె
ఆకుల నాడించు టేకు
ఒళ్ళంతా పెద్ద పెద్ద
పూగుత్తులు ధరించింది!

ఛెళ్ళుమనే ఎండ పగలు
చిరు చలి కెరటాలు రాత్రి ...
శుక్ల పక్షమైతేనా -
వెండి రేకు లురలు నింగి!

తురక పెండ్లికొడుకు లాగ
పూదండలు దిగజార్చుక
పరిమళాల నెగజిమ్మును
గిరి మల్లెలు, పున్నాగలు!

కొత్త నీటి ఎరుపు విరిగి
తళతళ మను కోనేరులు -
నింగిని వెదికే మబ్బుల
కలువ కనుల విచ్చి చూచు!

శారద జ్యోత్స్నా శోభలు
జీవన తో షోత్సవాలు!
నీరద గగన విహారము
లానందోత్సాహ రుచులు!

సప్త సంతానం

నిజమైన పెన్నేరు దొరుకుతుందా?
నిజమైన మొమ్మాయి మనకి లభ్యమా?"

అవి నిజమైనవో కావో మనకి తెలియదుగా. కావు కాబట్టే ఫలితం శూన్యం.

ఇది కాకుండా మద్రాసు వెళ్లి పేరున్న డాక్టర్లు అందరికీ చూపించుకున్నాను. ఎవ్వరి దగ్గరకి వెళ్లినా కన్సల్టేషన్ ఫీజు యాభై రూపాయలు, అదిగాక అన్ని టెస్టులు చేయాలంటారు. అన్నీ చేసి ఓ నాలుగైదు వేలు బిల్లు అయిన తరువాత లోపం లేదమ్మా! యీ మందులు వాడండి.... అవి వాడి ఫలితం లేక యింకో డాక్టరు.... యింకో డాక్టరు. డాక్టర్ల ఫీజులు ఎంత అవుతున్నాయో ప్రయాణపు ఛార్జీలు అంతే.

చివరకి విసుగెత్తి మానివేశాం

డబ్బుకి డబ్బుపోయింది. శని పట్టింది అన్నట్లు వాళ్ళు యిచ్చిన హార్మోన్ల ఇంజెక్షన్లు, టాబ్లెట్లు మింగి శరీరం నా మాట వినక నాకు వొంగలేనంత వూబగా తయారైయింది. ఇంత శరీరం వచ్చిందేమిటి అని అడిగితే ఆ మాత్రలు మింగితే అలా వస్తుంది అని నోరు చప్పరించేశారు.

తిరిగి నా శరీరం యథాస్థితికి రావాలంటే అదేదో గొప్ప అద్భుతం జరిగితే తప్ప... నేను టుమ్ టుమ్‌నే.

నా సన్నని నడుం చూసి మా పక్కింటావె (నా పెండ్లికి ముందు) "నా గాజులు నీకు వడ్డాణం లా సరిపోతుంది నిన్ను చూస్తూ వుంటే నాకు సిగ్గుగా వుంది" అని అనేది. ఇప్పుడు నేను ఆవిడ కంటే లావు.

లావు తగ్గడానికి చిట్కాలు ప్రారంభించాను. ఇన్నాళ్ళు పిల్లలకోసం పాటుపడ్డాను. ఇప్పుడు లావు తగ్గించుకోవడంకోసం పాట్లు మొదలైయింది

నాలుగు రకాల కూరలు వండక తప్పదు. వండినవి తినే ప్రాప్తి లేదు. అంగట్లో అన్నీ వున్నాయి. అల్లుడినోట్లో శని అనే మాదిరిగా.

అక్కడతో ఆగిందా? ఇంటికొచ్చేవాళ్ళు నన్ను చూసి వూరికే వెళ్ళలేక ఓ మాట విసిరి వెళ్ళేవారు. వారా మాట అనకపోయినందు వలన వారికి వచ్చే నష్టం ఏమి లేదుగానీ. అనినందువలన ఎదుట మనిషి ఎంతగా బాధపడతుందో వారికి తెలిసినా అదో పైశాచిక ప్రవృత్తి

గౌతమ బుద్ధుడు ఎన్నో శతాబ్దాల క్రితం అననే అన్నాడు. జీవహింస అంటే నోరులేని జంతువులని వధించడమే కాదు మాటలతో తోటి మనుష్యులని హింసించడం వలన వారి ఆత్మలు వ్యధ చెందడం కూడా జీవహింసే అన్నారు.

"పిల్లలు లేరుకదా! వారి వాటా కూడా హరిద్రే తింటూ వున్నది" అని ఒకరు

ఇల్లు శుభ్రంగా నీటుగా అందంగా వుండటం చూసి "వుండకేం చేస్తుంది. ఎక్కడ పెట్టిన వస్తువులు అక్కడే వుంటాయి, పిల్లలు వుంటే ఇల్లు పీకి పందిరి వేసేవారు, ఎంత సర్దినా తిరిగి కిష్కింధలానే వుంటుంది" అని.

"పిల్లలుంటే పని ఎక్కువ. గుంజీళ్ళు తియ్యాలి, ఎంత తిన్నా వంటికి పట్టదు. ఇప్పుడు పనేం వుంటుంది. వొళ్ళు పెరక్కేం చేస్తుంది" అని యింకొకరు.

"ఓ వెయ్యి అప్పు యివ్వండి, పిల్లలకి ఫీజు కట్టాలి" అని అడిగితే, "లేదంటే!"

"పిల్లా లేదు, జల్లా లేదు. మూట కట్టుకొని ఏం చేస్తారు? అప్పుగానేగా అడిగింది. పిల్లలున్న వాళ్ళయితే సాధక బాధలు తెలిసేవి" అని నిష్ఠూరాలు.

"పాపం! మీకు కాళ్ళు, చెయ్యి పడితే చూసేవాళ్ళు ఎవ్వరు? మా పిల్లాడిని పెంచుకోండి...."

అంటే మేము ముసలి వాళ్ళమయ్యామనా? ఈ కాలంలో మా వయస్సువారికి యింకా పెళ్ళిళ్ళు కావడం లేదు. అప్పుడే మాకు తద్దినాలకి రడి అవుతున్నారు జనం.

సాంఘిక మర్యాదలు వద్దు, సంబంధ బాంధవ్యాలు వద్దు, మేము నలుగురిలో తిరగడం మానివేశాం.

పెండ్లిళ్ళకి పేరంటాలకి వెళ్ళడం మానివేశాం. వెళ్ళాం అనుకోండి అందరూ మా చుట్టూ చేరి యివే ప్రశ్నలు.

నెలనెలా సరిగ్గా ముట్లు అవుతున్నాయా?

మంచి లేడీ డాక్టరు వద్ద చూపించుకోలేక పోయావా? వయస్సెంతా! కొంత మందికి ముప్పై రెండుకే ముట్లు ఆగిపోతుంది.

"మీరు తలుచుకుంటే ఎక్కడికైనా పోగలరు, మా కలా కాదే, పిల్లా, జల్లా, వీళ్ళని యీడ్చుకొని వెళ్ళేసరికి తలప్రాణం తోకకి వస్తోంది. మీ పనే రైట్, హాయిగా యీ కాలంలో పిల్లలు లేనివారే ధన్యులు" అని.

నా చుట్టు ఒక ప్రపంచాన్ని నిర్మించు కున్నాను. నాకుగా నేను అందులో బంధించు కున్నాను.

ఇంటిపని అంతా నేనే చేసుకుంటాను. పని మనిషిని పెట్టుకో లేదు.

అది అయిన తరువాత హాయిగా పుస్తకాలని చదువుకోవడం. వాటికన్నా మంచి స్నేహితులు ఎవ్వరున్నారు.

సీసాల సేకరణ!

సీసాలు సేకరించడం పాశ్చాత్య దేశాలలో చాలా మందికి ఒక సరదా. పశ్చిమ జర్మనీలో సీసాలు సేకరించే వారు 85 మంది కలసి ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సంఘంలో సభ్యుడైన ఒక సైనిక అధికారి 1500 మినీ లిక్కర్ సీసాలను సేకరించాడు. వాటిలో మద్యం ఉంటుంది. అయితే ఆ సీసాలన్ను ఎప్పుడూ తెరవరు. ఈ కృషిలో ఆయనకు ఒక స్నేహితురాలు సహాయ పడిందంట. అమెరికాలో సీసాలు సేకరించే వారి సంఘాలు 14 ఉన్నాయి. మినీ లిక్కర్ సీసాలను చాలా అధిక ధరలకి అమ్ముతారు. మామూలు లిక్కరు సీసాల కంటే కూడా వీటి ధరలు ఎక్కువగానే ఉంటాయి. ఈ సీసాల సేకరణ అమ్మకాలను వార్తాపత్రిక ప్రకటనల్లో కూడా ప్రకటిస్తుంటారు.

(గ్లోబల్)

అసలు తెలుగు డిక్షనరినో ఇంగ్లీషుదో సంస్కృతానిదో, అమరకోశమో పట్టుకుంటే కాలం ఎలా గడిచేది తెలిసేది కాదు.

ప్రభంద కావ్యాలు తాత్పర్యంతో వున్నది చదువుతూ వుంటే మెదడు పొరలు విప్పుకుంటూ వున్నట్లు అనిపిస్తుంది.

ఒక్కరు పద్యం కవి ఎందుకు వ్రాశాడో దానికి సంబంధించి యింకొక అర్థం వచ్చే పద్యం చెప్పడం, అవి చదువుతూ వుంటే నేటి సాహిత్యం ఒక సాహిత్యమా అనే భావనే కలగక పోదు.

ప్రపంచాన్ని ఔపోశన పట్టారా ప్రభంధాలలో.

చదువుతూ వుంటే యింకా చదవాలనే కాంక్ష.

మా మామగారికి బాగా వయస్సు అయింది.

ఆయన వరండాలో పడక కుర్చీలో పడుకొని పేపరు చదవడం, రామాయణం చదువు కోవడం, గీతలోని పద్యాలని తిరిగి తిరిగి చదువు కోవడం నిద్రపోవడం ఆయన దినచర్య.

రోజు మొత్తం మీద ఏ రెండు మూడు మాటలో ఆయన మాట్లాడేది.

ప్రొద్దుట లేచి స్నానం, జపం, అంటే గాయత్రి జపం, సూర్య నమస్కారాలు, వగైరా పూర్తి చేసుకునే సరికి పదకొండు అవుతుంది.

భోజనం చేసి పేపరు చదివి కుర్చీలోనే కళ్ళు మూసుకొని సేదతీరి, కాఫీతాగి. అలా షికారు వెళ్ళి వచ్చి తిరిగి స్నానం జపం, పళ్ళు, పాలు, పారాయణం నిద్ర.

ఎవ్వరైనా ఆయన దగ్గర పాపం మీ కొడుక్కి సంతతి లేదు అని అంటే– "ఋణానుబంధ రూపేణా పసు పత్ని సుతః అని అననే అన్నారు కదండి. వాళ్ళకి ఎవ్వరైనా ఋణపడి వుంటే సంతానంగా జన్మించి ఋణం తీర్చుకుంటాను. లేకపోతే లేదు. మనం ఎంతటి వారం, మన చేతుల్లో

ఆంధ్ర సచిత్ర వారపత్రిక పాఠకులకు మంచి అవకాశం!!

పోస్టల్ చందా దారులకు

మీరూ ఒక్క రు.20/- ఆదా చేసుకోండి!

ఆంధ్రసచిత్ర వారపత్రికకు ఒకేసారి సంవత్సర చందా కట్టే వారు బాలరంజని బాలల మాసపత్రికను 10 నెలలు ఉచితంగా పొందుతారు ఇది రు. 20/–ల ముదరాతో సమానం.

సంవత్సర చందా రు 143/–లు చెల్లించిన వారికి 52 వారాలు ఆంధ్రసచిత్ర వారపత్రికతో పాటు బాలరంజని 10 మాసములు ఉచితంగా పంపబడును పోస్టు ఖర్చులు మావే

చందా కట్టే వారు మనియార్డరు/. డిమాండు డ్రాఫ్టు ద్వారా సర్క్యులేషను మేనేజరు, ఆంధ్రపత్రిక, విజయవాడ–3 అను చిరునామాకు పంపుతూ ఈ దిగువ కూపను జతపరచాలని మనవి

నేరుగా మా కార్యాలయానికి చందా కట్టే వారికే ఈ సదుపాయం

ఆంధ్రసచిత్ర వారపత్రిక సంవత్సర చందా రు. 143/–లు మనియార్డరు/ డిమాండు డ్రాఫ్టు ద్వారా చెల్లిస్తున్నాను. నాకు ముదరాగా 10 నెలలు బాలరంజని సరఫరా చేయగోరాను.

పేరు : ______________________

అడ్రసు : ______________________

____



ఏముంది? క్రితం జన్మలో వాడు నాకు ఋణం వున్నాడు కాబట్టి. నాకు పుత్రుడుగా జన్మించాడు" అని అనేవారు.

అడిగిన వారు మళ్ళా నోరు ఎత్తేవారు కాదు.

ఆ కాలంలో నే పెద్దలు అన్నింటికి వివరంగా వ్రాసి పెట్టి పోయినప్పుడు మధ్య యీ మనుష్యులకి యీ చిన్న బుద్ధులు ఎందుకు?

ఒకరోజు

సాయం సంధ్యాకాలం.

మామగారు షికారుకి వెళ్ళ లేదు.

స్నానం చేయలేదు.

సంధ్య వార్చ లేదు.

నిర్వేదంగా మంచం మీద బాసింపట్టం వేసుకొని కూర్చొని వున్నారు.

తెల్లవారు ఝూమున మంచం దిగితే తిరిగి మంచం మీద చేరేది రాత్రి ఏ పదకొండు గంటలకో!

అంతవరకూ ఆ పడక కుర్చీనే ఆశ్రయం

అటువంటిది మంచం మీద ధ్యాన్యముద్రలో కూర్చున్నటు కూర్చున్నారు.

నేను కాఫీ చేసి తీసుకెళ్ళి యిచ్చాను.

"వద్దమ్మ ! గొంతుక ఒక మాదిరిగా వున్నది పంచపాత్రలో తీర్థం పోసి, నాలుగు తులసిదళం వేసి యివ్వమ్మా" అని అన్నారు.

నేను అలానే చేసి యిచ్చాను.

అది ప్రక్కన పెట్టుకొని–

"అమ్మా హరిద్రా! అలా కూర్చో!" అని అన్నారు.

ఆయనకి ఎదురుగా నేల మీద బాసింపట్టం వేసుకొని కూర్చున్నాను.

"పిల్లలు లేక పోవడం వలన మనం ఏదో పెద్ద పాపం చేశాం అందుకే మనకి పిల్లలు లేరు అనే తేలిక భావం మనలో ఎప్పుడూ పొరబాటున కూడా రాకూడదమ్మా. కొంత మందికి పుట్టిన పిల్లలని చూస్తే వారి కర్మ పరిహారార్థమే ఆ పిల్లలు కలిగారేమో ననే ఆలోచన కలగక పోదు.

మంచి సంతతిని పొందడం ఒక వరం. అది లేకపోతే అసలు వద్దు.

అందరికి ఇందిరాగాంధీ వంటి సంతతి ప్రాప్తమా!

బానిసత్వం అమ్మబడును

ఐదేళ్ళ కొకసారి వచ్చే
ఎన్నికల్లో
నువ్వు
ఐదు రూపాయలకు
ఓటు అమ్ముకుంటే
ఐదు సంవత్సరాల
బానిసత్వం కొనుక్కొన్నట్టే
కొత్త రంగుల పల్లకీ
మొయ్యడానికి ఒప్పుకొన్నట్టే!

-అడిగోపుల వెంకటరత్నమ్

సప్త సంతానం

హరిద్రా!

పెద్దలు సంతానాలని సప్తసంతానం అని అన్నారమ్మ. ఏనాడో అశోకుడు బావులు తవ్వించి చెట్లు నాటించాడు. ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోయింది.

మనదేశానికి మొదటి ప్రసిడెంటు అయిన బాబూ–రాజేంద్ర ప్రసాదుకి పిల్లలు లేరమ్మ.

జనతా లీడరు జయప్రకాశ్ నారాయణ్‌కి పిల్లలు లేరు. అందు వలన వారు భూమిలో కలసి పోలేదు. చరిత్రలో చిరస్థాయిగా నిలబడిపోయారు.

బెంగాలీ సాహిత్య కారుడు శరత్ బాబుకి పిల్లలు లేరమ్మా ! కాని ఆయన కీర్తి ఆయన సంతానం అమ్మ.

కడుపున ఒక బిడ్డని కనడం.... అదే సంతానం అనుకో కూడదు.

గుడులు, చెఱువులు కూడా సంతానమే అన్నారు. గుడి కట్టించే చెరువు త్రవ్వించే స్తోమత మనకు లేదు.

కీర్తి సంతానమే.

ఆ కీర్తి సంతానాన్ని పొంది సంతానవతివి కామ్మా" అని ఆశీర్వదిస్తున్నట్లు చెయ్యి ఎత్తారు.

నేను అక్కడే నేల మీద వంగి వారికి నమస్కరించాను.

ఆయన వుపదేశంలో నాకు గురుసాక్షాత్కారం లభించినట్లు అని పించింది.

నాకు ఆయన మామగారులా కనిపించలేదు.

దివ్య తేజస్సు.

గురువు.

గురూపదేశం పొందాను.

నాలో అదొక రకమైన భావన కలిగి మైకం క్రమ్మినట్లు అయింది.

నేను సాష్టాంగ నమస్కార భంగిమలో నే వున్నాను.

"హరిద్రా! అదేమిటి అలా పడుకున్నావ్ " నన్ను తట్టారు ఆయన.

ఆఫీసు నుండి వచ్చి వుండి వుంటారు.

నేను లేచి కొన్ని క్షణాలు అయోమయంగా ఆయన వేపు చూసి..... ఏం జరిగిందా అని సింహావలోకనం చేసుకొని మా మామగారి వేపు చూశాను.

ఆయన ప్రశాంతిగా పడుకొని వున్నారు.

దగ్గరకి వెళ్ళాను.

పంచపాత్రలోని తీర్థాన్ని ఆయన సేవించి పంచమహాభూతాలలో కలసి పోయారు.

నేను కెవ్వున అరవ లేదు.

ఏడవ లేదు.

ఆయనకి తన మరణ క్షణం తెలిసి నన్ను ఆశీర్వదించి తనువు చాలించారు.

గురు సాక్షాత్కారం నాకు లభ్యం అయింది కాబట్టి దానికి ఫలితం నాకు తప్పక లభిస్తుంది.

మామగారి వుపదేశం, ఆశీర్వాదం వున్నప్పుడు నేను సాధించగలను కదా!

సంతానం కోసం ఎన్నో బాధలు పడ్డాను.

సాహిత్య సంతానం పొందడానికి నేను కలం పేపరు అందుకున్నాను.

ఇదైనా నాకు లభిస్తుందో లేదో వేచి చూడాలి □